క్లుప్తంగా

వరద నివారణలో విఫలం

దేవరుప్పుల: ప్రకృతి వైపరీత్యాలతో ముంపు ప్రాంతాల్లో కలిగే వరదల నివారణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వరద ప్రాంతాలను ప్రజాప్రతినిధులు సందర్శించడమేగాక ఆచరణాత్మకంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన ప్రత్యామ్నాయ నివారణ చర్యలు శూన్యమన్నారు. వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన ప్రజానీకాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పేద విద్యార్థి చదువుకు చేయూత



చిల్పూరు: మల్కాపూర్ గ్రామానికి చెందిన కుసుమ రాజు కూతురు శ్రీవల్లి పై చదువులకు ఆర్థిక స్తోమత లేక పోవడంతో విషయాన్ని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కడియం శ్రీహరి గురువారం శ్రీవల్లి బీటెక్ చదువుకు కడియం ఫౌండేషన్ నుంచి ఆర్థిక సాయం అందజేశారు.

పీరీల ఊరేగింపు

బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామల్లో గురువారం పీరీల ఊరేగింపు నిర్వహించారు. మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో వర్షాలను సైతం లెక్క చేయకుండా పీర్లను డప్పు చప్పుళ్లతో గ్రామాల్లో తిప్పారు.

బాలుడి అప్పగింత



జనగామ రూరల్: ఇంటి నుంచి పారిపోయిన బాలుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన గురువారం జనగామ ఆర్టీసీ డిపోలో జరిగింది. ఆర్టీసీ డిపో హెడ్ కానిస్టేబుల్ రాంపెల్లి యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. నర్మెట మండలంలోని హన్మంతాపూర్ పరిధిలోని ఎట్టికుంట తండాకు చెందిన బాలి కుమారుడు నితిన్ 6వ తరగతి ఓ హాస్టల్‌లో చదువుతున్నాడు. ఇంటి నుంచి పారిపోయి జనగామకు వచ్చాడు. జనగామలోని బాలాజీ నగర్‌లో డిపో హెడ్ కానిస్టేబుల్ రాంపెల్లి యాదగిరి ఇంటి ముందు అనుమానస్పదంగా తిరుగుతుండగా డిపోకు తీసుకొచ్చాడు. జరిగిన విషయం డిపో మేనేజర్ జ్యోత్స్నకు వివరించాడు. దీంతో వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి అక్క నందినికి విద్యార్థిని అప్పగించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ యాదగిరిని డిపో మేనేజర్ అభినందించారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

రఘునాథపల్లి: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోని గోవర్ధనగిరి బస్టాప్ వద్ద ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై చాగర్ల రఘుపతి గురువారం తెలిపారు. సుమారు 75 నుంచి 80 ఏళ్ల గుర్తు తెలియని వృద్ధురాలు రహదారి పక్కన పెద్దమ్మ గుడి ముందు మృతి చెంది ఉంది. మతిస్థిమితం లేని వృద్ధురాలు కొన్ని రోజులుగా ఇక్కడే యాచిస్తూ జీవిస్తుంది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిచి చలిని తట్టుకోలేక మృతి చెందినట్లుగా తెలుస్తుంది. చామన చాయ రంగు, ఐదు ఫీట్ల ఎత్తు, కుడి చేతికి 1, ఎడమ చేతికి 12 ఇత్తడి గాజులు, కుడి చెంపపై రెండు పుట్టుమచ్చలు కలిగి ఉంది. యాచించే సందర్భంగా వృద్ధురాలు మరాఠీలో మాట్లాడేదని, వివరాల కోసం 8712685211, 871265035 నెంబర్లలో సంప్రదించాలని ఎస్సై కోరారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్–ఇప్పగూడెం రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నంబర్ 300/6-8 వద్ద గుర్తు తెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం జరిగింది. జీఆర్పీ ఎస్సై పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. ఘన్‌పూర్–ఇప్పగూడెం రైల్వేస్టేషన్ల మధ్య ఛాగల్లు సమీపాన గుర్తు తెలియని రైలు ఢీకొని 60 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి జుట్టు తెల్లగా ఉందని, బ్లూ కలర్ డ్రాయర్ వేసుకున్నాడని తెలిపారు. మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో భద్రపరిచామని, మృతదేహాన్ని ఎవరైనా గుర్తు పడితే జీఆర్పీ ఎస్సై 9866330257 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.



నర్మెట: వర్షాలతో నేలమట్టమైన బైరగోని అంజయ్య ఇల్లు



జనగామ:హైదరాబాద్ రోడ్డులో దుకాణాల ఎదుట వరద ప్రవాహం



లింగాలఘనపురం: నెల్లుట్ల చెరువు మత్తడి వద్ద చేపలు పడుతున్న జనం



జనగామ:గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో ఇళ్లలోకి చేరిన నీరు



జనగామరూరల్: జనగామ-వరంగల్ రహదారిపై నిలిచిన నీరు

జలదిగ్బంధం.. అతలాకుతలం

అల్పపీడనం కారణంగా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో పట్టణం, గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుని జనజీవనం అతలాకుతలమైంది. జోరు వానలకు చెరువులు , కుంటలు మత్తడి పోస్తున్నాయి. ప్రధాన రోడ్లు తెగిపోయాయి. వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు పలు గ్రామాలకు పూర్తిగా నిలిచిపోయాయి. చెట్లు నేలకొరిగాయి, చెరువు కట్టలు తెగిపోయాయి. శిథిలమైన ఇళ్లు కూలాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వాన, వరదలతో జనగామ పట్టణంతోపాటు పలు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు, కాలనీలు నీటమునిగాయి. రోడ్లు జలమయమయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యలు చేపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో వరద



తరిగొప్పుల: మరమ్మతు చేస్తున్న సిబ్బంది



జనగామ: తెరుచుకున్న చీటకోడూరు గేట్లు



జనగామ: హైదరాబాద్‌రోడ్డులో వరదలో ప్రయాణిస్తున్న వాహనాలు



జనగామ: నీటమునిగిన జనగామ ఆర్టీ కార్యాలయం



జనగామ:విద్యుత్ పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్న ఎన్పీడీసీఎల్ ఎస్ఈ, అధికారులు



కొడకండ్ల: రామవరంలో మత్తడి ఉధృతిని పరిశీలిస్తున్న మంత్రి దయాకర్‌రావు



చిల్పూరు: వెంకటాద్రిపేట గ్రామాల మధ్య రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తున్న చిల్పూరు వాగు



స్టేషన్‌ఘన్‌పూర్: మీదికొండ క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఉధృతంగా వరదనీరు



దేవరుప్పల వాగు ఉధృతి



జనగామ: హైదరాబాద్-వరంగల్ రహదారిలో..



జనగామ: ఉధృతంగా పటేల్‌గూడెం వాగు



జనగామ: బచ్చన్నపేట-నక్కవానిగూడెం వాగు ఉధృతి



జఫర్‌గఢ్: వడ్డెగూడెంలో కోతకు గురైన కల్వర్టు



లింగాలఘనపురం: పటేల్‌గూడెం కాజ్‌వేపై పొంగిపొర్లుతున్న వరద నీరు



చిల్పూరు: పునరావాస కేంద్రంలో అధికారులు



జనగామ: మత్తడి పోస్తున్న రంగప్ప చెరువు



రఘునాథపల్లి: తహసీల్దార్‌తో మాట్లాడుతున్న డీసీపీ సీతారాం



నవాబుపేట రిజర్వాయర్ వద్ద నీటిని పరిశీలిస్తున్న ఈఈ ప్రవీణ్, డీఈ సౌజన్య



రఘునాథపల్లి: వాగువద్ద ప్రజలను అప్రమత్తం చేస్తున్న ఎస్సై రఘుపతి



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుతో నిలిచిన రాకపోకలు



నర్మెటలో చెరువులను పరిశీలిస్తున్న ఎస్సై



స్టేషన్‌ఘన్‌పూర్: కూలిన పురాతన బురుజు



స్టేషన్‌ఘన్‌పూర్: మత్తడిపోస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్



కొడకండ్ల: కూలిన నీలిబందతండా ప్రాథమిక పాఠశాల ప్రహరీ



చిల్పూరు: కయ్యచెరువు కట్ట తెగిపోకుండా పనులు చేయిస్తున్న సర్పంచ్ రవీందర్



జనగామ రూరల్: పెంబర్తిలో చేపలు పడుతున్న ప్రజలు

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కొడకండ్ల: గత వారం రోజులకు పైగా వర్షాలు కురుస్తున్నందున పారిశుద్ధ్యం, దోమల వ్యాప్తితో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ జ్యోతి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య లోపంతో జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా అందుబాటులో ఉండాలన్నారు. విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకొంటూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భారీ వర్షాలతో చెరువు, కుంటలు ఉధృతంగా మత్తడి పోస్తున్నందున చేపల వేటకు వెళ్లవద్దని, కూలిపోయే ఇళ్లు ఉంటే వారికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఆశ్రయం కల్పించాలని ఎంపీపీ సూచించారు. ఈ సమావేశంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, వైస్ ఎంపీపీ వీరస్వామి, తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీఓ పరావస్తు శేషాద్రిసూరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి

సర్టిఫికెట్ల పంపిణీ



లింగాలఘణపురం: మండలంలోని బండ్లగూడెంలో న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు గురువారం ఎంపీపీ జయశ్రీఉపేందర్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. గత 15 రోజులుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగియడంతో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దుస్తులు, హెల్మెట్, సర్టిఫికెట్లను అందజేశారు. సర్పంచ్ విజయకుమార్, న్యాక్ బృందం సభ్యులు వేణుగోపాల్, కరుణాకర్ పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

జనగామ రూరల్: మణిపూర్ అల్లర్లను నిలువరించి శాంతిని నెలకోల్పాలని సామాజిక సేవకులు యాకూబ్ పాషా అన్నారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దోషులను కఠినంగా శిక్షించాలని గురువారం ముస్లిం, మైనార్టీ నాయకులు జనగామ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. వెంటనే ఘర్షణ నివారించి శాంతిని నెలకోల్పాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ప్రజలకు అండగా ఉండాలని అన్నారు. జమాల్ షరీఫ్, అక్బర్, సిరాజ్ యాకూబ్, సయ్యద్ రిజ్వానా, ఇస్మాయిల్, షబ్బీర్, అన్వర్, ఖలీద్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంపత్‌రెడ్డి

తరిగొప్పుల: ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు నిలువనీడలేకుండా నిరాశ్రయులైన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంపత్‌రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అబ్దుల్‌నాగారం సుమారుగా 30 పెంకుటిళ్లు పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా కూలిపోయాయని అన్నారు. వారిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరంలోకి తరలించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని గృహలక్ష్మి పథకంలో అర్హులుగా ప్రకటించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి భూక్య లింగం తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మనెంట్ చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: జీపీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపాన పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా కార్మికులు సమ్మె శిబిరం వినూత్నంగా గేదెకు వినతిపత్రం అందించి తమ నిరసనను వ్యక్తం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాధం, కొడెపాక శ్రీను, కుంభం రాజు, సింగపురం కుమార్, గాదరి యాకుబ్, దేవయ్య పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: గేదెకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

తలకిందులుగా జీపీ సిబ్బంది నిరసన

రఘునాథపల్లి: న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు తలకిందులుగా నిల్చొని నిరసన తెలిపారు. మండల పరిషత్ వద్ద జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్ ఆధ్వర్యంలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె గురువారం నాటికి 22వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు బుస్సారి సత్యనారాయణ, కొయ్యడ బిక్షపతి, బద్దుల భిక్షపతి, షారోన్, మల్లేశం, భాస్కర్, ఎండీ యూసుఫ్మియా, రాపోలు రాజ్‌కుమార్, లాల్‌సింగ్, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: కనీస వేతన చట్టం ఉద్యోగ భద్రతతో కూడిన పలు హామీల అపరిష్కృత సమస్యల సాధన కోసం తలపెట్టిన జీపీ కార్మికుల సమ్మెలో భాగంగా గురువారం నాటికీ రిలేనిరహార దీక్షలు 22వ రోజుకుకు చేరాయి. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు మాట్లాడుతూ ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యవైఖరి వీడి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

బియ్యం అందజేత

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లో ఇటీవల మృతి చెందిన బందారం పరుశరాములు కుటుంబ సభ్యులకు టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పంపించిన 50 కిలోల బియ్యం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్‌రెడ్డి గురువారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు పొన్నాల అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగం శివరెడ్డి, మల్లం సందీప్, మిన్నాలపురం శ్రీధర్, గంగం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న కరుణాకర్‌రెడ్డి